


# - భారతి -

రచన: 'ప్రవీణ్ సుశ్రీ'

అది అర్ధరాత్రి.....పన్నెండు కావస్తూంది.....ఊరంతా నిద్రాదేవి బాహుబంధంలో బిగువుగా బంధింపబడివుంది...ఎక్కడో! ఒక ఇంకోడి ఒకటే గోల చేస్తోంది. మొన్నటి వర్షానికి ఏర్పడ్డ ఆరోడ్డు ప్రక్కని చిన్నవాగులో కప్పలు బెక! బెక! మంటున్నాయి. ఇంకంతే! అంతగాఢ! నిశ్శబ్ద నిశీధిలో ఇంకే గొడవలేదు. నిశ్శబ్ద నిశీధి చిల్ల తెమ్మెరలు "ఝుయ్" అంటూ! తుమ్మెదల్లా రొదచేస్తూ! ఇంటింటికీ దేవుని ప్రసాదంలా పరిగమానంగా! పంచిపెడుతూ పోతున్నాయ్!...అంతా!...నిశ్శబ్దం! నిర్మలంగా! నిండుగా! నిండుకొని వుంది. ఈ ప్రగాఢ నిశ్శబ్ద నిశీధి ప్రశాంత వాతావరణం నా హృదయాన్ని రంజింప జేస్తోంది. నాకు ఆహ్లాదాన్ని కూరుస్తోంది; నన్ను హృష్ట హృదయుణ్ణిగా జేస్తోంది.

ఈ వాతావరణ పరిచయం నాకిప్పుడే కొత్తగాదు... కనీసం ఒకమాసం నుండి నేను ఆనందంగా అనుభవిస్తూనే వున్నాను. నేను కంపౌండరుగా విజయవాడ నుండి ఈ వూరు బదిలీఅయ్యాను ఒక నెల క్రితం : నేనొక రచయితను. పత్రికలకు, కథలు గేయాలు, వ్యాసాలు రాయడం నాకొక హాబీ. పగలంతా ఆస్పత్రిట్లో పనిముఖ్యం వల్ల నాకు కథలు రాసుకోడానికిప్పుడే వ్యవధి చిక్కడంలేదు. అందుకనే వూరుమాటు మణిగిం తర్వాత కథలు రాసుకోడానికి వుపక్రమిస్తాను.

ఆ వీధిలో అందరి ఇళ్ళకూ నా ఇంటికి చాలాదూరం వుంటుందవల్ల ఎటువంటి అలజడీవుండదు...నాతోబాటు నా ఫ్రెండు శంకరం కూడా వుంటున్నాడు. వాడు నాలాగే బ్రహ్మచారి. కాని ప్రస్తుతం వాడు ఏదో పెండ్లి చూపులని ఇంటిదగ్గర నుండి రావల్సిందిగా వుత్తరం వస్తే! వెళ్లిపోయాడు. మళ్ళా ఎప్పుడు వచ్చేది తెలియదు. వాళ్ళలా రాయడం వీడిలా కళ్ళకు, పెళ్ళికాయం గాకుండా వాళ్లివ్వకుంటూ రావడం మామూలే. వీడికి అమ్మాయి నచ్చితే! వాళ్ల నాన్నకు కట్నం నచ్చదు. వాళ్ల నాన్నకు కట్నం విషయం నచ్చితే వీడికి అమ్మాయి నచ్చదు. ఇదీ వీళ్ల వరుస. ఇటువంటి పరిస్థితిలో మటిడి

తిండ్లి ఎప్పుడౌతుందో! అసలు అవుతుందో లేదో అనేది కూడా నాకు కాస్త అనుమానంగానే వుంది.

ఇక నా గదిలో దీపం వెలుగుతోంది... దీపం చుట్టూ పురుగులు. ఆ పురుగులను వేటాడుతూ గోడమీద ఒక బల్లి కాచుకుని వుంది. అందుకే ఈ మధ్య నేను సగం వరకూ రాసి ఆపేసిన "ఆమె కథ ముగిసింది" కథ తాలూకు కాగితాలు తీసి చూడసాగాను.

ఇంతలో... ఎవరో బయట తలుపు కొట్టిన శబ్దం!... ఆ శబ్దంతో పాటు గాజుల గలగలల సవ్వడి. అస్పష్టంగానే కాదు విస్పష్టంగానే విన్నా!... నా ఒళ్లు జలదరించింది... ఒక్కసారిగా నా మేను గగుర్పొడిచింది. నా చేతిలోని కథ తాలూకు కాగితాలు నాతో చెప్పకుండగనే నేలరాలాయి. కాళ్లు, చేతులు గజ! గజ! వణికి పోతున్నాయ్!... జవ్వ తడారింది. ఏదో అనూహ్యమైన, అవ్యక్తమైన, అతీతమైన ప్రకంపనం నాలో కలుగుతున్నట్టుగా నాకు ప్రస్ఫుటమైంది... నా నరనాడులు లూర్పంగాయ్!... మరలా కాసేపటికి అదల నుండి అదే ధ్వని! ఈ దఫకన్నా పెద్దగానే వినిపించింది.


VIDHYA...

- SINGLE PHASE MOTORS
- THREE PHASE MOTORS
- SELF PRIMING CENTRIPATAL PUMPS
- CENTRIFUGAL PUMPS

*LOW CURRENT CONSUMPTION.*

IDEAL FOR:

DOMESTIC INSTALLATION,
GARDEN IRRIGATION
COOLING PLANTS
ETC.

*FOR DETAILS*

Phone: 82-340

VIDHYA INDUSTRIES
PEELAMEDU
COIMBATORE-641004.


కాస్త ధైర్యం చేసి "ఎవరూ?" అన్నా వణుకుతూన్న కంఠంతో. "నేనే లెండి! తలుపు తీస్తారా"... అవతల నుండి సమాధానం.. సందేహం లేదు ఎవరిదో స్త్రీ కంఠం... తప్పలేదు! 'చిక్కా! చిక్కా!' మంటూ గొళ్లె తలుపు తీశాను. అంతే! స్తంభించి పోయాను. నేనాకరకన్నా అధికాశ్చర్య భయాందోళనల్ని అనుభవించా నోటమాట పెగల్లా లేదు. నిజంగా! ఆమె ఒక స్త్రీ!.... తెల్లని చీర కట్టుకొని... తలలో తెల్లని మల్లెలు తురుము కొని... చిరునవ్వుతో నా ఎదురుగా నిల్చొని వుంది... తగిన ఎత్తు.. ఎత్తుకు తగిన అంగసౌష్టవం... చక్కని ఆమె కోలముఖం...! ముత్యాల్లా మెరిసిపోతూన్న ఆమె పళ్లు, కలువరేకుల్లా విప్పారిన ఆమె కళ్లు!... లాక్షారాగం పూసి నట్లుగానే ఎర్రగా మెరిసిపోతూన్న ఆమె లేత పెదాలు... ఆ నిశ్శబ్ద నిశీధిని పారద్రోలుతూన్న ఆ కాస్త లైటు వెలుతుర్లోనే! ఆమె సౌందర్యమంతా ఒక్కసారిగా తనివితీర చూశాను.

ఆమెను నేనదివరకెప్పుడూ చూడలేదు.

...."అలా! చూస్తారేం?... ఏదో భూతాన్ని చూసి నట్లు?..." అంటూ నవ్వుతుంటూ లోనికి వచ్చి తలుపు గడియ పెట్టి నే ఆరకం తాకూర్చున్న కుర్చీలోనే కూర్చుం దామె. నేను అప్రతిభుణ్ణయ్యాను. నా శరీరం అప్పుడు తుపానులోని కెరటాల్లాగ గడగడ వణికింది. "ఏమిటీమె ధైర్యం?... ఈమె ఎవరు?. నిజంగా! కొంపదీసి భూతం కాదుగదా?. ఇత్యాది సందేహ భావాల్లోనే సతమత మవుతుండగా. ఆమె మరలా ఇలా అంది......

"అరే! ఇంకా అలా నిలబడ్డారేం?... ఆ మంచంమీద కూర్చోండి!! "ఏమిటీమె పరామర్శ నాయింటికొచ్చి?... నాకేమీ నచ్చలేదు. ఎవ్వరు మునుగండా; ఏదో తప్పు చేసిన వాడిలా ముద్రముగ్ధుడిలా... నాకు తెలియకుండగనే ఆమె మాట శిరసావహించాను. 'ఓహో!" మీరు రచయితలా?.. సరే! ఇంకేం! ..సగం నేను వచ్చిన పని అయినట్లే!.. నేను రాసిన "ఆమె కథ ముగిసింది" కథ చూస్తూ అంది. ..."ఏమిటీ మీ కోర్కె .. ఈ వేళప్పుడు?...కొంప దీసి. డ!..."

"ఏమండీ! ..మాట్లాడరే?..."

"ఊఁ .." కలభావంగానే అన్నాను.

.."మీ పేరు?" ఆమె అంది.

"ఏమిటీ మీవాలకం?.. ధైర్యం?.. నీ కడగవల్సింది పోయి, ఆమె నన్ను అడగడం...? ఈమె పద్ధతి నాకేం నచ్చలేదు,

..."పే..రా!...నా పేరు...నా పేరు..." "ప్రవీ...ణ్ .. కుమార్" "కుమార్". ఎందుకలా కంగారు పడుతున్నావ్?.. మగవాడివి, ఇలా స్త్రీని యింటికొచ్చి అర్ధరాత్రి మాట్లాడుతూంటే!... సభ్యత తెలీనివాడిలా ప్రవర్తిస్తావేం?"

"క...గా...రు పడుతున్నానా?...అబ్బే! లేదే!...ఎందు . క కంగారు పడటం నాకేం...భయం?...అయినా నీకేమన్నా ద!.. క!...దయ్యానివా ధూ...ధూ.. తానివా? అయినా నాకు అలవాటులేని దానితో పైగా..స్త్రీలతో...పైగా ఒంటరిగా అర్ధరాత్రి మాట్లాడ్డం!' వాక్య పూర్తి చేయలేక పోయాను. మిగతాది దిగమింగాను. ఈమె కెంత ధైర్యం? మర్యాదలేకుండా 'కుమార్" అని చనువుగా పిలుస్తుందేం ఖర్మ!'!

"కుమార్" ఇలా చూడు? "నేనందంగా వుంటానా?" నాకు వున్న కాస్త భయం తొలిగిపోయింది. ఇతడు మామూలు కుమార్ కాయ్య!

"ఏకలో! అంటేనాకేం?"

"మరి?"

'సాధరే! లేకంటే! నన్ను!'

"అయితే! మీరు వివాహితులన్నమాట.

"ప్రవీణ్! టైం ఎంతయింది?" ధోరణి మార్చిఅంది. అలైటు వెలుతుర్లో నా ఎవిగార్ రిష్టువాచీ చూశాను "సరిగ్గా పన్నెండు"! అన్నా.

"కుమార్! నీకు పెండ్లి అయ్యిందా?"

"ఊహూ!"

"పోనీ ఎవరినైనా ప్రేమించావా?"

"ఊహూ!" "ఇదన్నీ ఈవిడ కెందుకు"? మనస్సులో అనుకున్నా. "అయితే! నీవింతవరకూ స్త్రీ సాంగత్యంలోని అతీత్యాని మాధుర్యాన్ని చవిచూడ లేదన్నమాట!" అంటూ ఆమె లేచి నా మంచం దగ్గరకు వస్తూ అంది. నా తలకాస్తేసి ఆమె పాదాల క్రింద పెట్టినట్లుయింది అంత చలిగాలిలో కూడా నాకు ముచ్చెమటలు పోసాయి! ఆమె ఇంకా నా దగ్గరకు వస్తోంది.

"మొగుడు లెన్నాడిలేవాడేమో? మరి లేకుంటే? ఇంత అరరాత్రి ఇంత ధైర్యంగా ఒక యువకుడి దగ్గరకు ఏ ఆడది వస్తుందంట? ఒంటరిగా వున్న నాకు, అప్పటి వరకు నాలో అణగారిన కామోద్రేకాలు ఒక్కసారిగా





గత
61 సంవత్సరముల
మంచి ప్రసిద్ధి
చెందినది.

Phone: 20246
Res : 20124


Grams :
"Samadbeedi"

నాలో పెల్లుబికాయి. ఇప్పుడు కాదంటే నన్ను చరిత అనగేలి చేస్తుంది అయినా ఇంతవరకు వచ్చిం తర్వాత భయమెందుకు? అనుమాన మెందుకు? కన్న పెంపు నుండి అడగాని సంతర్పణకేని నాదు ఆమె సాన్నిధిలో చూచేసరికి నన్ను నేను మర్చిపోయాను. ఏమైతే అయ్యింది "అని ఆమెను"

"ప్రవీణ్' ఏమిటిలా ఆలోచిస్తున్నావ్? నేనే వున్నా అనుకుంటూ వచ్చేనా? అలా అనుకునేదాన్నైయితే! ఇలా అర్ధరాత్రి వచ్చేదాన్నా? ఆమాత్రం యూహించుకోలేవా?" అంటూ ఆమె నాదగ్గరకు వచ్చి కూర్చుంటూ అంది.

అప్పటివరకు ఆమె అంటే నేను నిజంగా భయపడ్డా ఇప్పుడు అలా అనిపించని అపూర్వ శాంతమయిం పోయింది. దానికి బదులుగా ఏదో విచిత్ర శక్తి నన్ను కరించింది వెనుకా ముందూ ఆలోచించలేదు. ఆమెను నా బాహువుల్లో బంధించాను ఆమె నవ్వింది

మీ...
మనోల్లాసమునకు




మెర్రి బనియన్లనే
ధరించండి
ఏజెంట్లు లేని ఊళ్లలో ఏజెంట్లు కావలెను
వివరాలకు :
MERRY KNITTING CO
TIRUPUR-638604

"నీ పేరు?..."

"భారతి"

"నీవింత ధైర్యంగా! ఇంత అర్ధరాత్రప్పుడిలా వచ్చావే!...మరి నీ భర్త ఏమీ అనుకోడా?... అయినా అసలు నీవు నన్నెప్పుడు ఎక్కడ చూచావు? నేను నిన్నెప్పుడూ చూళ్ళేదే?" అన్నాను..ఆమెను ఇంకా దగ్గరగా హత్తుకుంటూ!

"ప్రవీణ్..!" నిన్ను నేను ప్రతిరోజూ చూస్తున్నాను...నీ వెంటే వుంటున్నాను గాని నీవు నన్ను గమనించడం లేదు.

ఎందుకో నా మనసు పదే పదే! నీతో కలవాలని కోరుతూంది. నా విషాద గాథ నీతో చెప్పుకోవాలని నే నెప్పటినుంచో అనుకుంటున్నాను. గాని నీ ఎదుటకు రావడానికి నాకు ధైర్యం చాలడం లేదు."ప్రవీణ్..." ఆమె అశక్తితో నన్నిలా అడిగింది.

"ఊ."

"అయితే! నా విషాదగాథ వ్రాస్తావా? వ్రాసి పత్రికలకు పంపగలవా? ఈ మానవలోకం నన్ను అనుమానించింది. కులటవని నిందించింది ప్రవీణ్" నన్ను నమ్ము నిజంగా నేనటువంటి దాన్నికాను. ఇంతవరకు నా ధర్మ తప్పు మరెవ్వరికీ అర్పించని ఈ దేహాన్ని ఇప్పుడు నీకర్పించబోతున్నాను. ఎందుకో నీ వంటే నాకు జాలి కలుగుతోంది. ఇకనేనిప్పుడు చేయబోతున్న తప్పు కానిప్పుడు నన్ను ఎవరేమీ అనలేరు. అలాగాదు ఎవరికి లేదు అదే ధైర్యంతో నే నిప్పుడు నిదగ్గరికి వచ్చా.

"ప్రవీణ్!" నా కోర్కె తీర్చు! "అంటూ భారతి" ఏమిటో మాట్లాడుతుంది! నాకేమీ వినిపించడం లేదు. నాలో యవ్వనరక్తం నరనరాల్లో విద్యుత్తుని ప్రవహిస్తోంది అంతే! నేనేమో మోచేసియ్యాలని ఉద్యుక్తున్నాను! ఇంతలో ఆమె "ప్రవీణ్" అని నా కోర్కె అది కాదు ముందు నాతో ఒక ప్రమాణం చేయి అందామె.

ఏమిటది?" ఆశ్చర్యంగా! కాస్త విసుగ్గా అన్నాను.

"నేను నా విషాద గాథ చెప్తాను! నీవు రచయితవు గదా దాన్ని నీవు కథగా వ్రాస్తానని ప్రమాణం చేయి.

నేను తటపటాయించాను. కానేం తర్వాత సరేనని ప్రమాణం చేశాను "భారతి" మరి నీ కథ చెప్పు! అన్నాను ఆమె అందమైన కళ్ళల్లో కదిలి చూస్తూ!

"టైమెంతైంది?" అంది భారతి, ఇంతలో మద్రాసు మెయిల్ "బోయ్" మంది. వాచిచూశాను "సరిగ్గా మూడు అయ్యింది" అని చెప్పాను. "అబ్బా! తెల్లవారుతూందే! ప్రవీణ్! ఇప్పుడు కాదు. ఇప్పటికే చాలా ఆలస్యమైంది. ఇక అందరూ మేల్కొంటారింకా కాసేపటికి రేపు సరిగ్గా రాత్రి పన్నెండు గంటలకే వస్తాను. రేపు నా కథ చెప్తా! సరే! జాగ్రత్త మనవిషయం మరి ఎవరికీ చెప్పకు సుమా. చెప్పావో? ఇక నేను నీకగుపించను! నీకు ప్రమాదంకూడా. ఇకవస్తా" అంటూ నా చేయిని తీసుకొని ముద్దు పెట్టుకుని ముందుకు సాగింది. నే నామెను అనుసరించా!

"మీ రెక్కడికి?" అంది నావేపుతిరిగి భారతి.

"అదే! నిన్ను దిగబెడదామని" అన్నాను నెమ్మదిగా.

"ఏమీ! అక్కరలేదు లెండి! నేను వచ్చేప్పుడు నా కెవరు తోడు వచ్చారని? నే నొక్కర్తినే వెళ్ళగలను! మీరు వెళ్ళండి" అంది నేను కదల్లేదు ఆమె మరలా అంది దయచేసి మీరు వెళ్ళండి ప్రవీణ్! నీ భారతి ఏమీ కాదులే!" అంది నన్ను అర్థిస్తూ. ఆమాట అనగానే నేను తన్మయుణ్ణయ్యాను. మారు మాట్లాడకుండా వెనుదిరిగి వచ్చేశాను. గుమ్మంలోకి వెళ్ళి వెనక్కి చూశాను.

ఆమె లేదు, ఆమె వెళ్ళిపోయింది!

ఇంట్లోకి వచ్చి మేనువాల్చాను నిద్ర పట్టడంలేదు. "ఇదికలా? నిజమా?" ఆమె నిజంగా మనిషా? దయ్యమా? భర్తఎవరు? ఇల్లుఎక్కడ? అడగలేదు రేపుఅడుగుతాం? ఆమెకు నేనంటే ఎందుకో ఇష్టం? చేతికి వచ్చిన అవకాశాన్ని చేతులారా పోగొట్టుకున్నానే? నా కోర్కె? రేపువస్తుందిగా తప్పక నాకోర్కె తీర్చుకుంటాను.

అభ్యంతర పెడితే? పెట్టదు! అలాఅభ్యంతర పెట్టేదైతే ఇంత అర్ధరాత్రి వచ్చి నాతో అంతచనువుగా మాట్లాడుతూందా? ఇటువంటి చిత్త ప్రవృత్తుల్లోనే కన్నుమూశాను.

మరుసటిరోజు రాత్రి పన్నెండు గంటలు ఎప్పుడవుతూందా ఎప్పుడామె వస్తుందా? ఎప్పుడు నాలో అణగారని నా తుచ్ఛపు కోర్కెలు తీర్చుకుందామా? అని ఎదురు చూస్తున్నాను. గట్టిగా నిర్ణయించుకున్నాను రాగానే ఆమెను గట్టిగా కౌగలించుకొని తనివితీరా ముద్దు పెట్టుకుని, మంచంపై చేరవేద్దామని జరుగబోయే ఆనందాన్ని తలంచుకుంటూ నాలో నేను పరవశం చెందుతున్నాను. అంతే! తలుపుకొట్టిన శబ్దం గాజుల గలగల వచ్చింది. టైం చూశాను సరిగ్గా పన్నెండు అయ్యింది ఆనందాతిరేకంతో తలుపు తీశాను. ఎదురుగా చిరునవ్వులు చిందిస్తూ భారతి.

"వచ్చావా భారతి! రా లోపలికి" ఆహ్వానించాను.

"రానను కున్నావా? నేను అడిన మాట తప్పను సుమా!" అంటూ భారతి లోపలికి వచ్చింది. నేను గడియ వేసివచ్చాను. "60" ఓల్ట్సు బల్బు ఆర్పి బెడ్ లాంప్ వెలిగించాను. ఆమె ఏమీ అనలేదు. అలానే చూస్తూ వుండి పోయింది.

నాలో తపన ప్రారంభమైంది. ఏదో తెలియని శక్తి నాలో ప్రవేశించింది అంతే వెనుకా ముందూ ఆలోచించకుండా ఆమెను గట్టిగా కౌగలించుకుని పక్కపై

SELECT BEST AND
USE ALWAYS...

R.K.S. KNITTINGS
TIRUPUR

R. K. S. BANIANS.

*Mfgrs:*

R. K. S. KNITTINGS

9/12, N. H. S. ROAD, TIRUPUR-638601

మెల్లగా స్పృశించాను. ఆమె ఏమీ అనలేదు. ఈ సారి గట్టిగా పెదాలు కొరికాను. "అబ్బా!" అంది అంతే ఆమెను నా ప్లాను ప్రకారం మంచంపై చేరవేశాను. ఆమె కనులు మూసుకుంటూ నన్ను దగ్గరకు లాక్కుంది. ఇక నేనామెపై విజృంభించాను! అంతే! నా కోర్కె తీర్చుకున్నాను, ఇరువురి మధ్య మాటలు లేవు.

నేను వెళ్ళి ఛేర్లో చేరగిలబడ్డాను. ఆమె మంచంపై కూర్చుంది లేచి! ఆమె నవ్వింది. నేను సిగ్గుపడ్డాను. కొంతసేపయింతర్వాత నేనిలా ప్రారంభించాను.

"భారతి" నీ గురించి తెలుసుకోవాలనుంది ఈ రోజు నీ కథ తప్పక చెప్పితీరాలి నేను తప్పక కథ వ్రాస్తాను!" అన్నాను. "ప్రవీణ్" తప్పక చెప్తాను కాని మనం ఇలా కలుసుకున్నట్టు మాత్రం నీరూంమేటుకిగాని మరి కెవర్కికే చెప్పకద్దు మీ రూంమేటు ఎక్కడికి వెళ్లాడు మరిఎప్పుడు వస్తాడు?" అంది. వాడు అర్జెంటు పనివుంది వాళ్ళవూరు వెళ్లాడు మరిఎప్పుడు వస్తాడో నాకు ఖచ్చితంగా చెప్పి వెళ్ళలేదు. ఏం ఎందుకు?" అన్నాను. నాకు అనుమానంగా వుంది కొంపదీసి వాడితోగూడా?"

"ఏమిటో ఆలోచిస్తున్నారు" అంది నవ్వుతూ.


అబ్బే! ఏంలేదు కానీయండి" అన్నా తడుముకుంటూ!

"సరే! కథ చెప్తాను. మరి మీరు ధైర్యంగా వింటారా?" అంది.

ఇలా ఆమె ఎందుకన్నదో నాకు బోధపడ్లేదు. అలాగే నిరుత్తరుడనై నిశ్చేష్టుడనై ఆమెవైపే చూడ సాగాను.

ఆమె నన్ను అదోలా చూసింది ఆచూపులు నాకు భయం కల్గించాయి. దీపం వైపు నాదృష్టిని మరల్చాను.

ఆమె ఇలా చెప్పడం ప్రారంభించింది. "ప్రవీణ్! మా యిల్లు ఈవీధిలోనే ఆ చివర వుంది. నాభర్త పేరు అప్పారావు. మాకు పెండ్లయి మూడుఏండ్లు అవుతూంది కానీ మాకు ఇంతవరకు పిల్లలు పుట్టలేదు.


- ఎలెక్ట్రిక్ మోటార్లు
- కాఫీ గింజలను రోస్ట్ చేసే యంత్రములు.
- కాఫీ గింజలను రుబ్బే యంత్రములు.
- నానపెట్టబడ్డ ఆహార ధాన్యాలను రుబ్బే యంత్రములు.
- చికరి మిక్సింగ్ మెషిన్స్.

ఈ యంత్రములన్నీ తయారుచేస్తున్నాము, మీకు కావలసినవాటికి ఆర్డరు ఇస్తే వెంటనే పంపగలము.

ఆంధ్రప్రదేశంలోని ఏజన్సీ షరతులకు దరఖాస్తులు కోరబడుచున్నాము.

: వివరములకు :

Phone : 22430

**JOTHI ENGINEERING WORKS**

165, PATEL ROAD : : COIMBATORE - 641009

ఒకరోజు మాబావ మద్రాసు వెళ్తూ మధ్యలో మా దగ్గర దిగాడు మమ్మల్ని చూచి పోదామని. కాని అంతకు ముందురోజే మావారు మచిలీపట్నం వెళ్ళారు క్యాంపుకి. ఎప్పుడు క్యాంపుకి వెళ్లి ఎప్పుడు వచ్చేది మాత్రం చెప్పి వెళ్ళరు. నేనే మాబావను మావారు వచ్చేంత వరకూ వుండమన్నాను. అసలు నేను మాబావ ప్రేమించుకున్నాం. మా పెద్దలకిష్టం లేకపోవడం వలన మా వివాహం జరుగలేదు. ఎప్పుడు ఏ మాటౌతుందేమోననే భయంచే నన్ను ఈ అప్పారావు కిచ్చి పెండ్లిచేశారు. మాబావ చాలా మంచివాడు పెండ్లి గాకముందు ఎలా వున్నా, నాకు పెండ్లి అయ్యేంతర్వాత మాత్రం నన్నొక సోదరిలా చూస్తూ వచ్చాడు. నేనూ అంతే! మాయిరువురిలో ఎవరికీ ఎటువంటి చెడు తలంపులూ లేవు. బావ వచ్చి నాలుగు రోజులైంది. కానీ మావారు రాలేదు. ఆ మిన్నిరోజులు ఎంతో పవిత్రంగా వున్నాం రాత్రులు మాబావ వేరేగదిలో నే నాగదిలో పడుకునే వాళ్లం గాని, లోకులు కాకులు. తలో రకంగా అనుకోసాగారు. నాకు కాస్త బాధ అన్పించింది. మరి మాబావ ఏమను కున్నాడో ఏమో "భారతీ" మీ శ్రీవారు ఇన్నిరోజులకీ రాలేదు. నాకు పనుల అర్జెంటు పని వుంది "వెళ్లకతప్పదు". అని చెప్పి వెళ్ళిపోయాడు. నేనప్పు డనుకున్నాను "బావా! ఎంత మంచివాడివి బావా!" అని.

మావారు ఆ మరుసటిరోజే వచ్చారు. నేను రాగానే చెప్పాను మాబావ వచ్చాడని, నాలుగురోజులు వుండి వెళ్ళాడనీ, చెప్పాను. "ఉహూ! ఇంకా వస్తున్నా డన్న మాట!" అన్నాడు నావైపు అదోలా చూచి. మరి ఆ "ఇంక" అనే పదంలో దాగున్న అర్థం నాకిప్పటివరకూ తెలియలేదు.

అప్పటి నుండీ మా యిద్దరిమధ్యా మౌనం, పర్వతంలా పెరిగిపోయింది. నన్ను అదోలా చూస్తారు, వూరికే కసురుకుంటారు, కోప్పడతారు ఒక్కొసారి కొట్టడం కూడా జరిగింది. ఏదో అసహ్యాన్ని చూచినట్లు, ఓ క్షుద్ర పురుగుని చూచినట్లు ఓ కుష్టువ్యాధిగల ప్రాణి చూచి నట్టుగానే నన్ను చూసి అసహ్యించుకుంటారు.

ఒకరోజు రాత్రి దగ్గర దగ్గరగా పన్నెండు కావస్తూంది. మంచి నిద్రలో వున్న నన్ను "ఏమే! భారతీ!" అని లేపారు. తాగి తాగి వచ్చినట్లున్నాడు వెళ్ళి తలుపు తీయగానే బయట వాతావరణాన్నంతా కలుషితం చేస్తూ సారావాసన "గుప్"మంది. కళ్లు వింత నిప్పులు చెరుగుతున్నాయి! జుట్టు రేగి వుంది దుబ్బులా. రక్తమెత్తిన వాడులా మనిషి తూలిపోతున్నాడు. ఆ సమయంలో వారిని చూస్తే నాకెందుకో భయం వేసింది. అది నరనరాల్లో నాటుకపోయి అంతటా కరెంటులా ప్రాకిపోయింది. ఎప్పుడూ వారలా త్రాగలేదు. నేను కాపురానికి వచ్చింతర్వాత అదే ప్రథమం, నేను వారినలా చూడ్డం "ఏమిటండీ" అన్నాను నేను.


వారు జేబులోంచి ఒక కవరు తీసి నాముఖంమీదకు గిరవాటేశారు నిర్లక్ష్యంగా, ఉగ్రంగా.

నేను నిలువెల్లా వణికి పోతున్నా. ఆ వణుకుతున్న చేతులతోనే చదవడం ప్రారంభించాను.

"శ్రీ అప్పారావు గారికి".

కొన్నివిషయాలు మీకు తెలియజెర్చాలనే ఉద్దేశ్యం

చక్కని అల్లిక - చిరకాల మన్నిక.




వీనస్ నిట్టింగ్ కంపెనీ,
తిరుపూరు 638604

తో మీకీ ఉత్తరం రాస్తున్నాను. మీరు నిజంగా చాలా అమాయకులు. మిమ్మల్ని చూస్తుంటే నాకు ఒక విధమైన జాలికల్గుతోంది. ఇది చదివిన తర్వాత మీరెటువంటి కోపోద్రేకాలకు లోనుకాకండి; అలాగైతే మీరు దాని పర్యవసానం చవిచూడగలరు. విషయం ఏమంటే మీ భార్య పేరి "భారతి' మీరు క్యాంపుకు వెళ్ళినపుడు ఆమె కాంతుతో ఆ నాల్గు రాత్రులూ నీ నుండి పొందే ఆనందాన్ని పొందగల్గింది. ఆమె అతనితో తనకామ దాహం తీర్చుకుంది. నీవు వచ్చే సమయానికి అతన్ని పంపించేసింది ఇలా నేను మీ సంసారంలో చిచ్చుర గలేస్తున్నానని భావిస్తే ఇకనీవు అవడిగారి మాయవలలో పడి కొట్టుకోలేవు. నేను ఎవరినో తెలుసుకోడానికి ప్రయత్నించేకన్నా, నీ భార్యను సరిదిద్దుకోడానికి ప్రయత్నించడంచాలా మంచిది!"

ఇట్లు,
నీ శ్రేయోభిలాషి'

క్రింద సంతకంలేదు. నాచేతిలోంచి ఆ కవరు అప్రయత్నంగానే జారిపోయింది. నాకండ్లు బాష్పపూర్ణమయ్యాయి.

నానోట మాట పెగ్లలేదు! "ఏమండీ! ఇదేమీ నాకు తెలియదండీ! వీళ్ళెవరో"? కంఠం గద్గదమైంది నాకు ఏమి చెప్పాలో తెలియలేదు అచేతనురాలనై ఏమీ తోచక వారి పాదాలపైన పడిపోయాను.

అంతే! కోపిష్టి చేతు నా వీపుమీద బలంగా గుద్దుతుంది. ఒకటి! రెండు! మరలా మూడో పోటుగుద్దు అంతే. ఇక నాకేం తెలియదు ఈరూపంలో ఇపుడు నీదగ్గరకు వస్తున్నా అని ఆమె కథ చెప్పడం ముగించింది.

నాకు ముచ్చెమటలూ పోసాయి. ఆమెనలానే చూస్తూవుండి పోయాను. గుడ్లప్పగించి అప్రయత్నంగా కళ్ళల్లోకరు.

ప్రవీణ్! భయపడుతున్నావా? ఎందుకు ఏడుస్తున్నావ్? వణికిపోతున్నావ్? ఈ నాకథరానే సమర్థత ధైర్యం నీకేవుంది. రాస్తావు కదూ? నాకోర్కె తీర్చవూ? ప్రవీణ్ నీవంటే నాకుచాలా ఇష్టం నిన్న నీపుర్వనాకు చాలా ఆనందాన్నిచ్చింది మరలా అదే! అదే. ఆనందాన్ని నాకివ్వూ. ఎలారా! నాదగ్గరకు అంటు నన్ను కౌగలించుకొని తనదగ్గరకు లాక్కుంటోంది భారతి.

నాకు ముచ్చెమటలు పోసాయ్! కాళ్లు చేతులు ఇంకా వణకడం ప్రారంభించాయ్! అప్పటి భయం మరలా నన్నావరించింది. నాకూపిరాడ్డంలేదు నే నేమైపోతున్నానో నాకు తెలీడంలేదు. అపుడు నాలో నేను లేను నే చెప్పాలి ఏమో అయిపోతున్నాను.

ఇంతలో మామూలుగా ముద్దాకు కోయిలు "భోంయ్" మనికూసింది. మరిభారతి ఏమనుకుందో ఏమో ఆమె నన్ను గట్టిగా ముద్దు పెట్టుకుని నన్ను నెట్టివేసి తలుపులు తీసుకుని బయటకు వుడాయించేసింది. టైం మూడయింది ఆమె అప్పటి ధోరణి నాకేం నచ్చలేదు.

నేను బయటకువచ్చి 'భారతి! భారతీ" అని వెంట బడ్డా ఆమె అగుపించలేదు. నాకు మతిపోయినట్లైంది. కాసేపటికి దూరంగా ఆ వెన్నెలలో తెల్లచీర కట్టుకుని వుండడం గమనించాను ఆకారం కదిలింది నావైపు కదిలి వస్తుంది ఆమె భారతి "భారతీ" అని పిలిచా సమాధానంలేదు.

ఆ ఆకారం నన్ను గట్టిగా పట్టుకుంది నేనూ ఆమెను గట్టిగా పట్టుకున్నా 'భారతీ" అంటూ.

"ప్రవీణ్ ప్రవీణ్" నన్ను కుదుపుతూ! ఎదురుగ్గా శంకరం.

నాచేతుల్లో వాడిచేతుల్లో నేను ఇవంతా అవ్యక్తంగానే అయ్యింది. నాకు తెలివి వచ్చింది. నాలిక్కరుచుకున్నా.

"ప్రవీణ్! ఎక్కడికీ అర్ధరాత్రివేళ! ఎవరీ భారతి? నేను అసలు కల్కలేను మాంగా రూంచేరాను. వాడు నన్ను ఏదో భూతాన్ని చూసినట్లు చూస్తున్నాడు. త్రాగడాన్కి మంచినీళ్ళిచ్చాడు, త్రాగాను. అడిగాడు మరలా 'భారతి" అని పిలుస్తున్నావే? ఆమె ఎవరు? చెప్పు! అని.

"ఎవరో నాకు తెలీదు రాత్రులు వస్తుంది' అర్ధోక్తిలో ఆపివేశాను

"ప్రవీణ్! భారతి పెండ్లి?"

"అయ్యిందట భర్త పేరు అప్పారావుట"

అంతేవాడు గడ్డు పెద్దవి చేసాడు, గజగజవణికి పోతున్నాడు! ఆంజనేయ దండకం ప్రారంభించాడు.

కాసేపటికి "ప్ర వీ ణ్ ఆమె నిజంగా లేదు ఎ ప్పు డో చ ని పో యింది. ఇపు డూ ద—య్యమై కట్టువాళ్ళ నిలా ఏ—ఏడిపిస్తుంది" అని నాదేమిటో చెప్పక పోతున్నాడు! బయట ఎక్కడో కుక్కల ఏడుపు గాజుల సవ్వడి అందెల రవళి ఇవే నాకు సన్నగా వినిపిస్తున్నాయ్! అంతే! అంతే!